ప్రజాశక్తి

శుక్రవారం 4 ఆగస్టు 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

రాజధాని రైతుల ఇళ్ల లబ్ధిదారుల

సంబరాలు.. గుబులు

తుళ్లూరులో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్న రాజధాని రైతులు

- రాజధానిలో నిలిచిన ఇళ్ల నిర్మాణం
- హైకోర్టు స్టేతో అయోమయంలో లబ్ధిదారులు
- 'సుప్రీం'ను ఆశ్రయిస్తామనే ధీమాలో ప్రభుత్వం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని అమరావతిలోని ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాన్ని నిలిపివేస్తూ రాష్ట్ర హైకోర్టు గురువారం స్టే ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇళ్ల నిర్మాణ వ్యవహారం అయోమయంలో చిక్కుకుంది. రాజధాని అమరావతి పరిధిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793 మంది పేదలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి గతనెల 24న సిఎం జగన్ శంకుస్థాపన చేశారు. ఈ వ్యవహారంపై హైకోర్టులో కొంతకాలంగా విచారణ జరుగుతున్నా ప్రభుత్వం హడావుడిగా గతనెల 24న శంకుస్థాపనకు పూనుకుంది. హైకోర్టు తుది తీర్పు వెలువడక ముందే తాము పేదల కోసం న్యాయపోరాటం చేసి విజయం సాధించామని సిఎం జగన్, మంత్రులు ఈ సందర్భంగా జరిగిన సభలో పేర్కొనడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో గురువారం హైకోర్టు స్టే ఉత్తర్వులు ప్రభుత్వ పెద్దలకు మింగుడు పడడం లేదు.

రాజధాని అమరావతిలో ఇళ్ల స్థలాలను ఈ ఏడాది మే 26న సిఎం జగన్ పంపిణీ చేశారు. అదేరోజు రాజధానిలో ఇళ్ల నిర్మాణానికి జులై 8న తాను శంకుస్థాపన చేస్తానని సిఎం జగన్ స్థలాల పంపిణీ సందర్భంగా వెంకటపాలెంలో జరిగిన సభలో ప్రకటించారు. ఈ మేరకు మే 26 నుంచి జులై మూడో తేదీ వరకు అధికారులు హడావుడి చేశారు. పట్టాల పంపిణీకి ముందే

▶ 2లో

2300 కిలోమీటర్ల యువగళం పాదయాత్ర శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నారా లోకేష్

అధికారంలోకి రాగానే వరికపూడిశెల

- నిర్మాణానికి హామీనిస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన లోకేష్
- 2300 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న యువగళం

ప్రజాశక్తి-ఈపూరు

టిడిపి అధికారంలోకి రాగానే వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పల్నాడు జిల్లాలో యువగళం పాదయాత్ర మూడోరోజైన గురువారం వినుకొండ, ఈపూరు మండలాల్లో కొనసాగింది. పాదయాత్ర ప్రారంభమైన తరువాత ఇప్పటి వరకు 2300 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొండ్రముట్ల వద్ద 2300 కిలోమీటర్ల మైలురాయికి చేరడం సంతోషంగా ఉందని లోకేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా వరికపూడిశెల ప్రాజెక్టుకు హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు అంది పల్నాడు ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. బొల్లాపల్లి మండలంలో ప్రజల సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. తొలుత సత్యనారాయణపురం గ్రామస్తులు

▶ 2లో

మాట్లాడుతున్న సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు

పేదల నివాసాలకు పట్టాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని దీర్ఘకాలంగా నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలిచ్చి, పక్కాగృహాల నిర్మాణానికి రుణాలు మంజూరు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు తీర్మానాన్ని బ్రాడీపేటలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమోదించింది. సమావేశానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు మాట్లాడారు. ఇళ్ల స్థలాలు లేని పేదలకు, వారివారి గ్రామాల్లో స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగాయని, ప్రజల అదాయాలు మాత్రం పెరగలేదని అన్నారు. పెరిగిన ధరలతో ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. అనేక కులాలు, మతాలు, సంప్రదాయాలున్న భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం ఏకరూప పౌరస్మృతి పేరుతో ప్రజల మధ్య విభజన సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మణిపూర్‌లో 3 నెలల నుండి తెగల మధ్య ఘర్షణలు జరుగుతున్నా మహిళలను వివస్త్రను చేసి ఊరేగిస్తున్నా, గిరిజనులపైన హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం, నరేంద్రమోడీ స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. దేశ వ్యాప్తంగా ముస్లిములు, క్రైస్తవులపై దాడుల, హత్యలు,

▶ 2లో

అధికారులు స్వాధీనం చేసుకున్న ఎరువులు, ముడి పదార్థాలు

రూ.50 లక్షల ఎరువుల నిల్వలు స్వాధీనం

- అక్రమంగా నిల్వ ఉంచినట్లు అధికారుల నిర్ధారణ
- పరీక్షల కోసం హైదరాబాద్‌కు నమూనాలు
- యజమానిపై సివిల్, క్రిమినల్ కేసులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో అక్రమంగా నిల్వ ఉంచిన సూక్ష్మ పోషక ఎరువులను అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువల రూ.50 లక్షల వరకూ ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. స్థానిక సత్తెనపల్లి రోడ్డు వాసవి బహుళ దుకాణ సముదాయంలో షాపు నెం.114, 175లో వ్యవసాయ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారుల గురువారం తనిఖీలు చేపట్టగా ఎరువులతోపాటు ముడిపదార్థాలనూ స్వాధీనం చేసుకున్నట్లు అగ్రికల్చర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి వాసంతి తెలిపారు. శ్రీ ధరణి అగ్రిటెక్ పేరుతో మార్కెటింగ్‌కు మాత్రమే అనుమతులున్నా ప్యాకింగ్ చేసి మరీ అక్రమంగా విక్రయిస్తున్నట్లు

▶ 2లో

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రజిని

చంద్రబాబు పాఠాలకు ప్రజల గుణపాఠం తప్పదు

వంద పడకల ఆస్పత్రి ప్రారంభోత్సవంలో వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు పాఠాలు చెబుతున్నారని, వచ్చే ఎన్నికల్లో ఆయనకు ప్రజలే గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఎద్దేవ చేశారు. రూ.30 కోట్లతో చిలకలూరిపేట పట్టణంలో నిర్మించిన ఆస్పత్రిని గురువారం ప్రారంభించిన మంత్రి మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం ఈ ప్రాంత ప్రజలకు వరమని చెప్పారు. ఏకంగా 151 మంది ఎమ్మెల్యేలను ఒంటి చేత్తో గెలిపించుకున్న జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యేగా అయినా గెలవలేని లోకేష్‌కు

▶ 2లో

పేదల నివాసాలకు పట్టాలివ్వాలి : సిపిఎం

(మొదటి పేజీ తరువాయి)

గృహదహనాలు జరుగుతున్నాయన్నారు. వీటిపై పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో 20 వేల కుటుంబాలవారు ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసముంటున్నారని, వారందరికీ పట్టాలివ్వాలని కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమయినందున విత్తనాలు, ఎరువులు, రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. సీజన్ మారినందున కళ్ల కలకలు, జ్వరాలు ఇతర వ్యాధులు ప్రబలుతున్నాయని, ప్రభుత్వ వైద్యశాలలో తగిన మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి, ఎన్.భావన్నారాయణ, ఎం.రవి, కె.నళినీకాంత్, ఎస్.ఎస్.చెంగయ్య, నాయకులు బి.కోటేశ్వరి, ఎల్.అరుణ పాల్గొన్నారు.

రూ.50 లక్షల ఎరువుల నిల్వలు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

తేలింది. గోదాము యజమాని కె.సురేష్‌కు పలుమార్లు ఫోన్ చేయగా తిరుపతిలో ఉన్నానని, తాళాలు తమ గుమస్తాలతో పంపిస్తానని చెప్పి నుండి సాయంత్రం వరకు రాకపోవడంతో అధికారులు గోదాము తాళాలు పగలగొట్టి నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు వారి శ్రీనిధి లైసెన్స్ పేరుతో నరసరావుపేటలో అక్రమంగా ప్యాకింగ్ చేసి అమ్ముతున్నారని, సంబంధిత వ్యక్తిపై సివిల్, క్రిమినల్ కేసులతోపాటు 6ఎ కేసు కూడా నమోదు చేస్తామని వాసంతి తెలిపారు. ప్యాకింగ్ మిషన్‌లు, ప్యాకింగ్ చేసిన సూక్ష్మ పోషకాల బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ నిల్వలు, కల్తీలపై సమాచారం ఉంటే 8008203288కు తెలపాలని వాసంతి కోరారు. నమూనాలను పరీక్షల కోసం హైదరాబాద్‌కు పంపుతామని, కల్తీవని తేలితే కఠిన చర్యలుంటాయని మండల వ్యవసాయాధికారి వి.నరేంద్ర బాబు చెప్పారు. తనిఖీలలో విజిలెన్స్ ఎస్.ఐ రామచంద్రారెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు పాతాలకు ప్రజల గుణపాఠం తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

లేదన్నారు. రైతులకు సంపూర్ణ రుణమాఫీ అని 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అరకొరగానే ఇచ్చారని విమర్శించారు. డ్వాక్రా రుణాలు మొత్తం మాఫీ చేస్తానని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా చేయలేదన్నారు. 600 హామీలిచ్చిన టిడిపి వేటినీ సరిగా అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేసిందన్నారు. జగన్ 11 మంది బీసీలను మంత్రులుగా చేశారని, నలుగుర్ని రాజ్యసభకు పంపారని, టిడిపి అధికారంలో ఉండగా ఎంతమంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చారని ప్రశ్నించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఒక్క రోజులో అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి - చేబ్రోలు : మండలంలో 'మీ ఊరికే మీ తహశీల్దార్' పేరుతో వరుసగా గ్రామాల్లో పెండింగ్‌లో వున్న అర్జీలు, రెవెన్యూ సేవలను న్యాయపరంగా సమర్ధవంతంగా సమస్యలను చేబ్రోలు తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ క్షేత్ర స్థాయిలో పరిష్కరిస్తుండటంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంపై గోపాలకృష్ణ మాట్లాడుతూ మండల ప్రజలు ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా ఈ కార్యక్రమం ద్వారా పెండింగ్ లో వున్న అర్జీలు సమస్యలు కొరకు అందించే సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో ఉన్నటువంటి అర్జీలు,సమస్యలు పెండింగ్లో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసి తగినంత మంది సిబ్బందిని గ్రామానికి తీసుకువెళ్లి పెండింగ్లో ఉన్న అర్జీలను పరిష్కరించగలిగే పరిస్థితి ఉన్న ప్రతి అర్జీని అక్కడికక్కడే పరిష్కరించారు.

అధికారంలోకి రాగానే వరికపూడిశెల

(మొదటి పేజీ తరువాయి)

లోకేష్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలో శ్మశానవాటిక లేక అంత్యక్రియలు చెరువుల, పొలాల్లో చేయాల్సి వస్తోందని, గ్రామంలోని మురుగునీటి కాల్వలు లేవని, వర్షాకాలంలో దోమలబెడద తట్టుకోలేకపోతున్నామని వివరించారు. పొలాలకు వెళ్లేందుకు దారి లేక రైతులు, కూలీలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. గ్రామంలో శుభకార్యాలు జరుపుకోవడానికి కమ్యూనిటీ హాలు నిర్మించాలన్నారు. లోకేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తరువాత కొచ్చర్ల గ్రామస్తులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉందన్నారు. సురక్షిత నీటి కోసం ఓవర్ హెడ్ ట్యాంక్, ఎస్సీలకు కమ్యూనిటీ హాలు నిర్మించాలని కోరారు. అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతున్నాయని, వాటిని పేదలకు అందించాలని అన్నారు. అంగలూరు గ్రామస్తులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తమకు ఈనాం భూములు కావడంతో బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. నిషేధిత జాబితా నుండి మా భూములను తొలగించి పట్టాలు ఇప్పించాలన్నారు. లోకేష్ స్పందిస్తూ ఈ సమస్య తనదృష్టిలో ఉందని, అధికారంలోకి వచ్చాక సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ అనుభవదారులను గుర్తిస్తామని అన్నారు. అంగలూరు వద్ద అరటితోటవద్ద రవాణాకు సిద్ధంగా ఉన్న అరటిగెలలను లోకేష్ పరిశీలించారు. రైతు శ్రీనివాసరావు తన కష్టాలను చెబుతూ జి-9 రకం అరటి మూడెకరాలు సాగుచేశాను, రూ.3 లక్షల పెట్టుబడి పెడితే ఎకరాకు రూ.20 వేల చొప్పున రాబడి వచ్చిందని చెప్పారు. టన్ను 30వేలు పలకాల్సిన పంటను కొనుగోలుదార్లు రాక రూ.3 వేలకు అమ్ముకున్నానన్నారు. మరో రెండెకరాల్లో జామతోట వేస్తే పురుగుపడి కాయ చెడిపోయిందని తెలిపారు. ప్రభుత్వం నుంచి బీమా సొమ్ము అందడం లేదన్నారు. ఏటేటా నష్టాలతో వ్యసాయం చేయడం కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాదయాత్రలో టిడిపి పలనాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు,నక్కా ఆనంద్ బాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుళ్లూరులో కొవ్వొత్తులతో మానవహారంగాఏర్పడ్డ మహిళలు, రైతులు

సంబరాలు.. గుబులు

(మొదటి పేజీ తరువాయి)

రాజధానిలో ఇళ్ల నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పంపగా కేంద్రం అనుమతిచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వమూ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపనకు హడావుడి చేసింది. అయితే జులై మొదటి వారంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి లేఖ అందింది. స్థలాల పంపిణీపై కోర్టులో కేసులు ఉన్నందున ఇళ్ల నిర్మాణానికి నిధులివ్వలేమని, కోర్టులో కేసులు తేలిన తరువాత ఈ ఆర్థిక సంవత్సరం ముగింపులోగా ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయితేనే నిధులు ఇవ్వగలమని పేర్కొంది. దీంతో గతనెల 8న జరగాల్సిన శంకుస్థాపనను వాయిదావేశారు.

వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణం జరపాలని ప్రయత్నించినా చివరి దశలో వాయిదాపడటాన్ని జీర్ణించుకోలేని ప్రభుత్వ పెద్దలు ఇళ్లనిర్మాణం తొలుత రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించి కేంద్రం నుంచి తరువాత తీసుకోవచ్చునన్న ధీమాతో గతనెల 24న మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో సిఎం జగన్ శంకుస్థాపన చేశారు. కోర్టు నుంచి ప్రభుత్వానికే సానుకూల నిర్ణయం వస్తుందని భావించినా పరిస్థితి తారుమారైంది. ఇళ్లనిర్మాణాన్ని హైకోర్టు తప్పుపట్టింది. దీంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది.

అంతేగాక రాజధానిలోని ఆర్-5 జోన్‌లో దాదాపు 70 శాతం మంది లబ్ధిదారులు ప్రభుత్వమే ఇళ్లునిర్మించి ఇవ్వాలని మూడో ఆప్షన్‌కు మొగ్గుచూపారు. ప్రభుత్వం నిర్ధేశించిన సొమ్ముకు ఇళ్ల నిర్మాణం సాధ్యం కాదని, పునాదులకే ఎక్కువ ఖర్చు అవుతుందని అందువల్ల ప్రభుత్వమే ఇళ్లనిర్మాణం చేపట్టాలని మూడో అప్షన్ వైపు ఆసక్తి కనబర్చారు. దీంతో ప్రభుత్వమే షేర్ వాల్ టెక్నాలజీతో నిర్మాణాలను గరిష్టంగా ఆరునెలల్లో ఇళ్లను పూర్తిచేస్తామని ప్రకటించింది. మూడు రోజుల్లో కృష్ణాయపాలెంలో మూడు నమూనా ఇళ్లనుకట్టి సిఎంకు చూపారు. సిఎం ఈ ఇళ్లను లబ్ధిదారులకు గతనెల 24న పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇస్తుందని గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన లబ్ధిదారులకు భావిస్తుండగా గురువారం హైకోర్టు స్టేఉత్తర్వులతో తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే హైకోర్టు స్టే ఉత్తర్వులపై తాము సుప్రీంకోర్టుకు వెళతామని ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. మరోవైపు ఆర్-5 జోన్‌లో స్థలాల పంపిణీ, ఇళ్ల నిర్మాణంపై కొన్నేళ్లుగా పోరాడుతున్న రాజధాని రైతుల న్యాయపోరాటానికి హైకోర్టు తాజా స్టే ఉత్తర్వులతో ఊరట లభించినట్టు అయింది. తమ పోరాటం ఫలించిందని వారు గురువారం రాజధాని గ్రామాల్లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.

సెంటు స్థలం లబ్ధిదారులకు బ్యాంక్ ఖాతాలు

ప్రజాశక్తి - తుళ్లూరు : సెంటు స్థలం లబ్ధిదారులకు అధికారులు బ్యాంక్ ఖాతాలు సిద్ధం చేస్తున్నారు.స్థానిక పంచాయతీ కార్యాలయం పక్కన సిఆర్‌డిఎ సిబ్బంది బ్యాంక్ ఖాతాలు తెరిచేందుకు అవసరమైన ఫారాలు నింపి లబ్ధిదారులకు అందజేశారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ ప్రక్రియ సాగింది. లబ్ధిదారులకు జీరో అకౌంట్ సౌలభ్యం కల్పించారు. రాజధాని అమరావతిలోని ఐనవోలు లే అవుట్‌లో సెంటు స్థలం పొందిన వివిధ గ్రామాలకు చెందిన కొంతమంది ప్రభుత్వమే తమకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్న ఆప్షన్‌ను ఎంచుకున్నారు. వారికి బ్యాంక్ ఖాతాలు తెరిచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మండల పరిధిలో ఇప్పటివరకు 1100 మందికి బ్యాంక్ ఖాతాలు తెరిచేందుకు సహకారం అందించినట్లు గృహ నిర్మాణ శాఖ అధికారులు చెప్పారు. ఆర్ - 5 జోన్ లో గహ నిర్మాణాలపై హైకోర్టు స్టే విధించినా లబ్ధిదారులకు బ్యాంక్ ఖాతాలు తెరిచే ప్రక్రియ జరుగుతుండడం చర్చ నీయాంశమైంది.

నేటి ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - చేబ్రోలు : గ్రామపంచాయతీ కార్మికులందరూ శుక్రవారం గుంటూరు కలెక్టర్ ఆఫీస్ ఎదురు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ హనుమంతరావు కోరారు. ఈమేరకు పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆశా వర్కర్, ఆమె సోదరునికి నివాళులర్పించారు. సమావేశంలో ప్రభాకర్, సుబ్బారావు, పుల్లయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయండి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : సచివాలయాల ప్రత్యేక నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. పనుల్లో సమస్యలుంటే లిఖితపూర్వకంగా సంబంధిత అధికారులకు తెలియచేయాలన్నారు. తెలిపారు సకాలంలో పని పూర్తి చేయని అధికారులపై ఫిర్యాదు చేస్తే తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ దాసరి నారాయణరావు, ఎంపిపి బి.పద్మలీల, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి డైరెక్టర్ బి.రంగారావు, వైస్ ఎంపిపి వి.వెంకటేశ్వరమ్మ, ఎంపిడిఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి - తాడేపల్లి : తాడేపల్లి ప్రకాశం బ్యారేజ్ వద్ద ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం ఏర్పాటు చేయడానికి గురువాం సాయంత్రం ఎమ్మెల్యే ఆర్కే కార్పొరేషన్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు, ఈనెల చివరి నాటికి విగ్రహం ఏర్పాటు పూర్తిచేసే దిశగా త్వరితగతిన నిర్మాణ పనులను చేపట్టాలని ఆదేశించారు. విగ్రహ ఏర్పాటుతోపాటు జంక్షన్ ఇంప్రూవ్మెంట్ చేసి ప్రకాశం బ్యారేజ్ నమూనాను కూడా ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిందిగా కాంట్రాక్టర్‌కు సూచించారు.

పురుగుమందు తాగి మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-దుగ్గిరాల

భర్త మద్యం అలవాటు భార్యను కడ తే ర్చినది ప్రతినిత్యం భర్త మద్యం సేవించడం తట్టుకోలేకపోయినా భార్య పురుగుమందు తాగి మరణించిన సంఘటన మండలంలోని పెదపాలెం గ్రామంలో జరిగినది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దర్శి నాగ శ్రీవాణి (30) భర్త లీలా ప్రసాద్ అతిగా మద్యం సేవించడంతో మనస్థాపం చెందిన ఇద్దరు పిల్లల తల్లి శ్రీవాణి పురుగుమందు తాగి ఆదివారం ఆత్మహత్యకు పాల్పడింది. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించింది. గురువారం స్థానిక పోలీసులు పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు . స్థానిక ఎస్ఐ ఏ శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపి మృతి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వేగంగా వెళుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టడంతో ఆర్ఎంపి మృతి చెందిన ఘటన అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిపై గురు వారం చోటుచేసుకుంది. మండల కేంద్రం రొంపిచర్ల పెట్రోల్ బంకు సమీపంలో ఈ ప్రమాద ఘటన జరిగింది. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు కర్లకుంట గ్రామానికి చెందిన ఆర్ఎంపి నబీషా (36) వ్యక్తిగత పనులపై ద్విచక్రవాహనంపై రొంపిచర్లకు వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో అది అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టాడు. ఇది గమనించిన స్థానికులు 108 కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి వచ్చిన వాహన సిబ్బంది కొన ఊపిరితో ఉన్న నబీషాకు ప్రాథమిక చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు చెప్పారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రొంపిచర్ల ఎస్సై సిహెచ్ సురేష్ బాబు తెలిపారు. మృతునికి భార్య,ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

నబీషా మృతిపట్ల ఆర్ఎంపి, పిఎంపి, పారామెడికల్ అసోసియేషన్ నాయకులు నరస రావ ు పేటలోని ప్రభుత్వాసుపత్రిలో నబీషా మృతదేహాన్ని సం దర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆర్ ఎంపి, పిఎంపి,పారామెడికల్ అసోసి యేషన్ నాయకులు జి.జోగేశ్వర బాబు, నాసరయ్య,యస్.రమేష్ బాబు,భాస్కర్ రెడ్డి, గోదా రమేష్ కుమార్, అంకిరెడ్డి, సంగీతరావు, వెంకటేశ్వర్లు,వెంకయ్య,హరిబాబు,మస్తాన్ వలి పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో గాయపడ్డ వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - అచ్చంపేట: మండలం పెద్దపాలెం ఎస్సీ కాల నీలో అగ్ని ప్రమాదంలో గాయపడి గుంటూరులో చికిత్స పొందుతున్న వృద్ధ రాలు దాములూరి మేరీలు గురువారం తెల్లవారుజామున జిజిహెచ్ లో మృతి చెం దింది. జూన్ 18వ తేదీన జరిగిన ప్రమాదంలో పెదపాలెం ఎస్సీ కాలనీలో కొన్ని ఇల్లు దగ్ధ మయ్యాయి. ఆ ప్రమాద సమ యంలో మేరీలు తన మనవ రాలు కాపాడపోయి అగ్ని ప్రమాదంలో శరీరమంతా కాలి వైద్యశాలలో చికిత్స పొం దుతూ మృతి చెందింది. మృతదేహాన్ని ఆమె స్వస్థలం పెద పాలెంకి తరలించారు నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ బంధు వులతో ఫోన్ ద్వారా తన ప్రగాఢ సంతాపం తెలిపారు. స్థానిక టిడిపి నాయకులు ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మేరీలు భౌతిక కాయానికి నివాళులర్పించారు.

చోరీ కేసులో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ద్విచక్రవాహనాల చోరీ కేసులో నిందితుడిని గురువారం అరెస్ట్ చేశారు. తెనాలి 3వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనంలో నిందితుడు షేక్ నాయబ్ రసూల్ అలియాస్ నాయబ (22) ను కటకటాలు వెనక్కినెట్టారు. నిదితుడివద్ద రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎస్ రమేష్ బాబు తెలిపారు. ఒకటి తెనాలి 3 టౌన్ పరిధిలో ఒకటి, మరోకటి తెనాలి వన్ టౌన్ పోలిస్ స్టేషన్ పరిధిలో దొంగలించడం జరిగిందని సిఐ తెలిపారు. రిమాండ్ నిమిత్తం నిందితుడిని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

చినకాకానిలో బంగారు, వెండి వస్తువులు చోరీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కార్పోరేషన్ పరిధి చినకాకాని లోని ఓ నివాస గహంలో చోరీ జరిగింది.గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించి బంగారు,వెండి వస్తువులను దోచుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు కార్పొరేషన్ పరిధి చినకాకానికి చెందిన రామినేని రామ కృష్ణ ఫోటోగ్రాఫర్‌గా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో గత నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు తన తల్లితో కలిసి కొండపల్లిలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి ఈ నెల రెండవ తేదీ ఇంటికి తిరిగి వచ్చారు. తలుపులకు వేసిన తాళాలు పగుల కొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాతాళాలు సైతం పగలగొట్టి బీరువాలో దాచుకున్న సుమారు రూ.70వేల విలువైన బంగారు వెండి వస్తువులను గుర్తుతెలియని దుండగులు దోచుకుని పారిపోయారు. దీంతో బాధితులు రామకృష్ణ గురు వారం మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయ గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినీ ఫక్కీలో చోరీ

ప్రజాశక్తి-దుగ్గిరాల: మండలంలోని చిలువూరులో బుధవారం రాత్రి సినీ ఫక్కీలో దొంగతనం జరిగింది. పోలి మెట్ల పుణ్యవతి అనే వృద్ధురాలు రాత్రి 9 గంటల సమ యంలో ప్రహరీ గోడ గేటు వేసి వస్తుండగా అప్పటికే ఇంటి ఆవరణలో నక్కి ఉన్న ముగ్గురు యువకులు ఆమె నోటిలో గుడ్డకుక్కి మెడలో ఉన్న ఏడు సవర్ల బంగారు గొలుసు , మూడు సవర్ల గాజులు లాక్కొని పరారయ్యారు. వీటి విలువ లక్ష 50 వేల వరకు ఉంటుందని బాధితురాలు తెలిపింది. గురువారం బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మంగళగిరి రూరల్ సిఐ భూషణం, దుగ్గిరాల ఎస్సై ఎ.శ్రీని వాస్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గుం టూరు నుండి వచ్చిన క్రైమ్ టీం కూడా సం ఘటన స్థలాన్ని పరి శీలించింది. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు

ప్రజాశక్తి - తుళ్లూరు

ఆర్ - 5 జోన్ లో ఇళ్ళ నిర్మాణాలపై హైకోర్టు స్టే విధించడం ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ మెండెం కోటేశ్వరరావు అన్నారు.గురువారం ఆయన హైకోర్టు వద్ద విలేకరులతో మాట్లాడుతూ,సిఎం జగన్ మోహన్ రెడ్డి హైకోర్టు,సుప్రీం కోర్టులో గెలిచి ఇళ్ళు నిర్మిస్తున్నామని చెప్పిన మాటలు కోర్టు స్టే ఇవ్వడంతో అబద్ధాలని తేలిపోయిందని అన్నారు.రాజధానిలో దళితులు,ఇతర పేదల బాగోగులను గాలి కొదిలేచి ఎక్కడి వారినో ఇక్కడకు తెచ్చి వారి మధ్య గొడవలు పెట్టాలని చూస్తున్నారని జగన్ మోహన్ రెడ్డి పై మండిపడ్డారు.నేటికీ అనేకమంది దళితులకు ప్లాట్లు కేటాయించలేదని,కౌలు చెల్లించలేదని అన్నారు. పేదల కిచ్చే పెన్షన్ ను 5 వేలకు పెంచుతామని, పట్టా భూములతో సమాన ప్యాకేజి హామీల అమలు ఊసే లేదన్నారు.అమరావతి దళిత బహుజన జెఎసి కన్వీనర్ చిలకా బసవయ్య కోర్టు స్టే పై ఆనందం వ్యక్తం చేశారు.స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ, జగన్ మోహన్ రెడ్డి పేదల ముసుగులో తన పార్టీ కార్యకర్తలకు అమరావతిలో సెంటు స్థలాలు కేటాయించారని అన్నారు.కోర్టు స్టే విధించిన నేపథ్యంలో అమరావతిలో సెంటు స్థలం పొందిన వారికి వారి సొంత ఊరిలో ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్నారు. హైకోర్టు స్టే పై ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్ళినా న్యాయపరంగా ఎదుర్కొంటామన్నారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 30,243
మిర్చి ఎగుమతి	: 28,370
మిర్చి నిల్వ	: 11,597

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10,000 - 23,000
నెం.5	12,000 - 20,000
273	10,000 - 20,000
341	10,000 - 23,500
సూపర్10	13,000 - 13,000
	నాన్ ఎసి
తేజ	10,000 - 23,500
బడిగి	11,000 - 26,000
దేవనూరు డీలక్స్	12,500 - 20,500
తాలుకాయలు	5,000 -14,500
	ఎసి
334	10,500 - 20,500
నెం.5	18,200 - 20,000
273	18,500 -18,500
341	13,000 - 22,000
4884	17,000 - 17,000
తేజ	9,500 - 23,500
బడిగి	12,000 - 25,000
దేవనూరు డీలక్స్	15,000 - 20,700
తాలుకాయలు	5,000 -13,000

వెలగని వీధి దీపాలు!



వీధి దీపాలు లేకుండా ఉన్న పెనుమాక - కృష్ణాయపాలెం వెళ్లే ప్రధాన రహదారి

ప్రజాశక్తి - తాడేపల్లి

పెనుమాక నుండి కృష్ణాయపాలెం వెళ్ళు ప్రధాన రహదారిలో కానరాణి వీధిదీపాల కాంతులు సాయంత్రం సమయాల్లో వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్లే భక్తులకు తీవ్ర ఇబ్బందులు. కరెంట్ బిల్లులు కట్టడం రెండు రోజులు లేట్ అయితే ఫీజు తీసుకు పోతా మంటూ బెదిరించే అధికారులు, వీధి దీపాలు వెలిగించడంలో తమ యొక్క ఉద్యోగం సక్రమంగా చేస్తే బాగుండేదని, రాత్రి సమయాలలో వీధి దీపాలు లేక వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉండదని వాహనదారులు విమర్శిస్తున్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
DISPUTE No. 120 of 2022

Between:-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Station Road, Tenali ...Disputant
and
Mr.N.Ramesh and Others ...Opponents

OPPONENT-5
Mr.Gollamudi Venkateswarlu, S/o Yakobu, Sec. Grade Teacher, Staff No.0635754, Govt.Primary School (DNT), Machavaram Po., Ponnuru Mdl., Guntur Dist.

Whereas the above named Disputant filed the above Dispute against you for recovery of a sum of Rs.57,977.00 for notice of you that you are hereby required to appear before the Deputy Registrar of Chits, Guntur on 08-08-2023 at 10.00 a.m. either personally of through an advocate and for your defence/objections. If you fail to attend the office of the Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)
B M S D PRASAD,
ADVOCATE,
TENALI.

చిలకలూరిపేట పురపాలక సంఘం

Roc.No. 370/Works/2022/E1 **Date : 02-08-2023**

E-Procurement Notice

I. **1. Number of Works : 21** **2. Estimate Contract Value :1,47,17,944/-**
3. Name of Work :- Construction of GTS, Roads, Drains & Culverts at various places in Chilakaluripet Municipality under GGMP, 15th FC, DMFT and General Funds
4. Bid Document Download Start Date : 03-08-2023 11.00 AM
5. Bid Document Download End Date : 10-08-2023 4.00 PM
6. Bid Submission Closing Date 10-08-2023 4.30 PM
7. Name and address of the office : **Commissioner**
Chilakaluripet Municipality,
Phone : 08647 - 253994, 9849906585
for other detaisl Visit : https://tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner,
Chilakaluripet Municipality.

IN THE COURT OF HON'BLE ADDL, IX CHIEF JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P. No. 160 of 2020
BETWEEN:
Sudabathula kanakadurga and another **....Petitioners**
V/s
Dubbudu Sneha Reddy and others **... Respondents**
To,
R-2
A R C L Kumar Reddy, S/o Narsi Reddy, Aged about Major, (Driver of the crime vehicle car bearing No. RS. 08.GQ.4484)R/o H.No. 4-6-49/1, I[St] lane, Hanumaiah Nagar, Koritipadu, Guntur, A.P-522 007.

Please take notice that the petitioners herien has filed the above **O.P.No. 160 of 2020,** Claiming compensation against you and others. the said case is posted to **12-09-2023** for your appearance either in person or through an Advocate. If failed to appear before the Hon'ble Court the said date at **10.30. A,M** the matter will be heard and decide exparte

(BY ORDER OF THE COURT)
M. VENKATAIAH
ADVOCATE
O/o Sree Nilayam\, 1[st] H.No. 3-10-10/A, Gokhale Nagar, Library Lane Ramnthapr, Hydrabad.
Mobile No. 98482 55392

సిపిఎస్‌ను రద్దు చేసే వరకూ పోరాటం

- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయండి
- డిఎ, ఇతర బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.విజయసారధి

సమావేశంలో మాట్లాడుతున్న విజయసారధి

ప్రజాశక్తి-మాచర్ల

సిపిఎస్ రద్దు చేసే వరకు తమ పోరాటం కొన సాగుతుందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.విజయసారధి డిమాండ్ అన్నారు. గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో యుటిఫ్ శాఖ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరాజు అధ్యక్షతన మాచర్ల, దుర్గి, వెల్దుర్తి మండలాల యుటిఎఫ్ సభ్యుల ప్రాంతీయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన విజయసారధి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ రంగంలోని విద్యాలయాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు చేప ట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో ఉండే ఉపా ధ్యాయుల సంఖ్యకు విద్యార్థుల సంఖ్యను గమనంలోకి తీసుకోకుండా ఉపాధ్యాయలతో నాడు-నేడు, ఇతర బోధనేతర పనులతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యా యులను విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ భయ పెడుతూ మానసిక వత్తిడికి గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా అమ్మఒడి నిధులు అందని విద్యార్థులకు వీటిని మంజూరు చేసి, సమదుస్తుల కుట్టుకూలిని విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలను గమనంలోకి తీసుకోని మధ్యాహ్న భోజన రేటు కూడా పెంచాలన్నారు. 3,4,5 తరగతులను హైస్కూల్స్‌లో విలీనం చేయడం వలన విద్యార్థులు ప్రవేట్ స్కూల్స్‌కు వెళుతున్నారని విమర్శించారు. డిఎ, ఇతర బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శులు షేక్ ఆయేషాసుల్తానా, ఎ నాసర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎ.శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి జెవిడి నాయక్, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ గాలిబ్‌సాహెబ్, పి.పట్టాభిరామారావు, పి.పోతురాజు, సుబ్రమణ్యం, పోలా.మల్లికార్జునరావు, యు.వెంకటేశ్వర్లు, రామారావు, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డిఎలు ఇవ్వండి

ప్రజాశక్తి-రెంటచింతల

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలోను, లబ్దిదారులకు సంతృప్తిని కలగచేయడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, అటువంటి ఉద్యోగుల సమస్యలను పరిష్క రించకుండా రోడ్డెక్కించడం, రిలే దీక్షలు చేయించడం ఎంత వరకు సమంజసమని ఉద్యోగ సంఘాల నేతలు ప్రశ్నించారు. రెండవ రోజైన గురువారం సత్రశాల టెయిల్పాండ్ ప్రాజెక్టు విద్యుత్ ఉద్యోగులు పలువురు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పెండింగ్ డీఏలు ఇవ్వాలని, పర్సనల్ పే వద్దని, ఏక సభ్య కమిషనన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో ఏఈ భరత్,రాజేష్, రంగారావు, నరేష్, అమర్నాథ్ రెడ్డి, సుబ్బారావు యాదవ్,వెంకటేశ్వర్లు,రమేష్, కోటయ్య, సుశీల, జ్యోతి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

'కృష్ణవేణి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కవిత

హనిమిబాయి

లక్ష్మీప్రసన్న

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఈ నెల 2న విడుదల చేసిన డిగ్రీ చివరి ఏడాది బి.కామ్. కంప్యూటర్ 5వ సెమిస్టర్ ఫలితాలలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

బికాం కంప్యూటర్స్ విద్యార్థినిలు బి.కవిత, కె.హనిమి భాయి లు 700 మార్కులకు గాను 604, 602 మార్కులతో 86 శాతం, డి.లక్ష్మీ ప్రసన్న 592 మార్కులతో 84 శాతం సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థినిలను అభినందింనట్లు తెలిపారు.. అను భవజ్ఞులైన అధ్యాపకుల బోధనతో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, విద్యతో పాటు క్రీడ లకు ముఖ్యంగా క్రమశిక్షణ అలవర్చడంలో ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను కళాశాల డైరెక్టర్ కె.నాస రయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఎంఆర్‌కె సతీష్‌బాబు, హెచ్ఒడి షేక్ సర్దార్ అభినందించారు.

14న అప్రెంటీస్ మేళా

ప్రజాశక్తి-మాచర్ల

ఈ నెల 14న స్థానిక ప్రభుత్వ ఆర్ఐటిఐ కళాశాలలో జరగనున్న అప్రెంటిస్ మేళాను విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా కన్వీనర్ మాచర్ల ఆర్ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.ఎస్.వి ప్రసాద్ బాబు కోరారు. ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలల్లో వివిధ ట్రేడ్ లలో శిక్షణ పొంది సర్టిఫికెట్లు సాధించిన ప్రతి ఒక్కరు ఈ మేళాకు హాజరు కావచ్చునన్నారు. కార్యక్రమానికి ప్రముఖ కంపెనీల నుండి పలువురు పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి మేళ ప్రారంభమవు తుందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఫణిదం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న చిత్రం

ఆశా యాప్ పై అవగాహన

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేమవరపు ప్రదీప్ ఆధ్వర్యంలో కిల్కారి మొబైల్ అకాడమీ సేవలు, ఆశా యాప్ లపై శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. కిల్కారి ,మొబైల్ అకాడమి కోర్సు స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ రాజు ఆశా వర్కర్లకు అవగాహన కల్పించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిల్కారి మొబైల్ అకాడమీ ద్వారా అందరూ సాధారణ,హైరిస్క్ గర్భవతులు, మాతాశిశు సేవలు అందించు నెట్వర్క్ ఆసుపత్రుల వివరాలు, వారి బర్త్ ప్లాన్ ఎక్కడ ఏర్పాటు చేసికొన్నది, సుఖ ప్రసవం పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి మొబైల్ నెంబర్ కి టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫోన్ చేసి అలర్ట్ చేస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి డివిజన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.డి.నాగ పద్మజ, జిల్లా డిసిఎం ఎన్. సురేష్, ఎంపిహెచ్ఒ మహమ్మద్ ఖదీర్, సూపర్‌వైజర్‌లు వెంకటేశ్వర్లు, మణిరావు, సంపూర్ణ దేవి, వరలక్ష్మి,మార్గరెట్ తదితరులు పాల్గొన్నారు.

కళ్ల కలక నివారణ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో జర్నలిస్టులకి కళ్ల కలక వ్యాప్తి నిరోధక కిట్లను పంపిణీ చేశారు. గురువారం స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య యువజన సంఘ ముఖ్య సలహాదారు నాయకులు అచ్యుత శివప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితము కోరి పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్న జర్నలిస్టులు సేవలు వెలకట్ట లేనివని కొనియాడారు. కరోనా వ్యాప్తి సమయంలో సైత సమస్యలకు ఎదురొడ్డి జర్నలిస్టులు సేవలందించారని ప్రశంసించారు. కొత్త రామకృష్ణ మాట్లాడుతూ కండ్లకలక వ్యాప్తి చెందుతున్న కారణంగా ఉడత భక్తిగా అహర్నిశలు పనిచేసే జర్నలిస్టులకు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా నివారణ కిట్లను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు హరే రామ చెంచయ్య, వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి గుడి అధ్యక్షులు సింగరీ మధు సూదన్ రావు, గుంటూరు జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెరుమళ్ల శివన్నారాయణ, ఆవోపా అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు, గోశాల అధ్యక్షుడు మాడా రమేష్, ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి బచ్చు సందీప్, ఆర్యవైశ్య యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ చిల్లంచర్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తల్లి పాల వారోత్సవాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రొంపిచర్ల

గొరిజవోలు

రొంపిచర్ల మండలంలో మూడవ రోజైన గురువారం తల్లి పాలవారోత్సవాలు కొనసాగాయి. సంతగుడిపాడు, బుచ్చిపాపన్నపాలెం,రొంపిచర్ల,గోగులపాడులలో వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధి. కారి డాక్టర్ బి. మురళీధర్, ఐసిడియస్ సూపర్ వైజర్ కె.శశి దేవి, ఆయా గ్రామాల సర్పంచులు యు సీతమ్మ, ఎంపిటిసి టి.మాధవి, మాజీ సర్పంచ్ పి.అంజనారెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎండిఓ కె.మ్యాథ్యూబాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జడ్పిటిసి పిల్లి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ సం క్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలన్నారు. ఎంపిపి గడ్డం బాలనాగమ్మ మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. మండలంలో అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని ఆదే శించారు. వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి వివరించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని గొరిజవోలు అంగన్వాడి సెంటర్ లో వైయస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎసి డిపిఓ నిర్మల, వైసిపి నాయకులు కె.వెంకట్రెడ్డి, అంగన్వాడి టీచర్లు, గ్రామ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు,గర్భవతులు,బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

గుంటూరులో కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు, తాడికొండ ప్రదర్శనలో విజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

మణిపూర్‌లో శాంతిభద్రతలను కాపాడాలి

గుంటూరులో ఎస్‌ఎఫ్‌ఐ, తాడికొండలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు

మణిపూర్‌లో శాంతి భద్రతలను కాపాడాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం శంకర్ విలాస్ వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడుతూ మణిపూర్ ఘటన దేశంలోని ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురిచేస్తోందని అన్నారు. దాదాపు 80 రోజులపాటు జరిగిన హింసకాండ గురించి పార్లమెంటు సైతం చర్చించకపోవడం సిగ్గుచేటన్నారు. దీనికి ప్రధాన మంత్రి బాధ్యత వహించాలని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఆడుతున్న ఆటలో ఆ రాష్ట్ర ప్రజలు, మహిళలు విద్యార్థులు బలిపశువులయ్యారని మండిపడ్డారు. ఇప్పటికైనా మణిపూర్‌లో శాంతి భద్రతను కాపాడటానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, ఎస్.కె.సమీర్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు యశ్వంత్, భరత్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

మణిపూర్‌లో నరమేధం ప్రపంచమంతా తెలిసినా ప్రధాని నరేంద్ర మోడీకి బిజెపి నాయకులకు చీమకుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని పిసిసి ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్‌కుమార్ అన్నారు తాడికొండలో సినిమా హాల్ సెంటర్ నుండి ట్యూబ్‌లైట్ సెంటర్ వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ కులాలు, మతాలకు అతీతంగా దేశ ప్రజలందరూ ఏకతాటి మీదకు వచ్చి ఈ నరమేధాన్ని ఖండించాలన్నారు. పార్లమెంటులో సమాధానం చెప్పలేని మోడీ మన్ కి బాత్ అంటూ షో చేస్తూ ఉంటారని ఎద్దేవ చేశారు. బిజెపి పతనానికి మణిపూర్ నుంచే బీజం పడిందన్నారు. గుజరాత్‌లో బిజెపి చేసిన అల్లర్ల వల్ల లబ్ధి పొందినట్టు 2024 ఎన్నికల్లో కూడా లబ్ధి పొందాలని ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి కుట్ర పన్నిందని, వీటిని ప్రజలు జాగ్రత్తగా గమనించాలని కోరారు. కార్యక్రమంలో తాడికొండ మండల అధ్యక్షులు షేక్ లియాకత్ అలీ, మండల మాజీ అధ్యక్షులు ఎ.శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు షేక్ రహంతుల్లా, ఎ.సూర్యనారాయణ, షేక్ అబ్దుల్ అలీ, షేక్ రహిమ, షేక్ ఆరిఫ్, రమేష్‌కుమార్, షేక్ నాగుల్, ఎ.ఆనందరావు పాల్గొన్నారు

తాడేపల్లిలో నేడు ర్యాలీ

ప్రజాశక్తి-తాడేపల్లి

మణిపూర్‌లో మారణహోమానికి నిరసనగా క్రైస్తవ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు తాడేపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముగ్గు రోడ్డులోని చర్చి నుండి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ ఉంటుందని, అందరూ పాల్గొనాలని కోరారు.

పనిభారం, బెదిరింపులతో ఆశాలు సతమతం

ప్రజాశక్తి-మంగళగిరి

సదస్సులో ప్రసంగిస్తున్న యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మి

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా జరిగే పోరాటంలో ఆశ వర్కర్లందరూ భాగస్వాములవ్వాలని ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మి పిలుపునిచ్చారు. ఆశ వర్కర్ల ప్రాంతీయ సదస్సు స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కె.లక్ష్మీ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక ఆశా వర్కర్లకు తీవ్రమైన పని భారం మోపిందని, సెల్ ఫోన్లలో ఆన్లైన్ పని చేయాలని ఆదేశాలు ఇచ్చారని, పని చేయలేని వారిని మానుకోమ్మని బెదిరిస్తున్నారని అన్నారు. ఆశ వర్కర్లతో అధికారులు వెట్టిచాకిరి చేయిస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా ఎక్కడికక్కడ ప్రతిఘటనకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ కనీస వేతనం కూడా లేని ఆశా వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలన్నింటిని రద్దు చేశారని అన్నారు. సంక్షేమ పథకాల వర్తింపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, రిటైర్మెంట్ వయస్సు పెంపు, సెలవులు తదితర సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు ఆశ వర్కర్లు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి కమలాకర్ మాట్లాడుతూ పోరాడనిదే సమ్యలను ఏ ప్రభుత్వమూ పరిష్కరించదని చెప్పారు. సదస్సులో యూనియన్ నాయకులు కుమారి, స్వర్ణకుమారి, వాణి పాల్గొన్నారు.

లైఫ్‌సైన్స్ అంతర్జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

లైఫ్ సైన్స్ విభాగాల అధ్వర్యంలో అంతర్జాతీయ లైఫ్‌సైన్స్ సదస్సును ఈ ఏడాది డిశంబర్‌లో సాబిన్స్-2023 అనే పేరుతో నిర్వహించనున్నట్లు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను ప్రో చాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, మిజోరం యూనివర్శిటీ మాజీ విసి డాక్టర్ కె.సాంబశివరావులతో కలిసి పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, నోబెల్ బహుమతులు సాధించిన ప్రముఖ శాస్త్రవేత్తలు ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు. బయో టెక్నాలజీ, వ్యవసాయ, ఫార్మసీ, ఫుడ్ టెక్నాలజీ, రసాయనిక శాస్త్ర విబాగాలన్నీ కలిపి లైఫ్ సైన్స్ అనే అసోసియేషన్ కిందకు వస్తాయన్నారు. ఈ ఐదు రంగాలలో నిష్ణాతులైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు రూపొందించిన పరిశోధనా, అద్యయన పత్రాలను విశదీకరించనున్నట్లు తెలిపారు. బయోటెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీతో పాటు వ్యవసాయ, ఫార్మసీ రంగాల్లో విద్యాభ్యాసం చేస్తున్న వారికి లైఫ్‌సైన్స్ పట్ల అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మానవ మనుగడకు అవసరమైన పై ఐదు విభాగాలలో యువ శాస్త్ర వేత్తలను ప్రోత్సహించడానికి ఆయా విభాగాల్లో నూతన పద్ధతులను కనుగొన్న యువ శాస్త్రవేత్తలకు, నూతన విధానాలపై రూపొందించిన పరిశోధనా పత్రాలకు, జీవితకాల సాధన చేసిన యువ పరిశోధకులకు అవార్డులను ప్రకటించనున్నట్లు వివరించారు. సుమారు 27 దేశాల నుండి శాస్త్రవేత్తలు, పరిశోధకులు పాల్గొని తాము రూపొందించిన పరిశోధనా, అధ్యయన పత్రాలను విద్యార్థులకు వివరిస్తారని చెప్పారు. డాక్టర్ కెఎస్.జగన్నాథరావు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా లైఫ్‌సైన్స్ అంతర్జాతీయ సదస్సుకు కెఎల్ యూనివర్శిటీ వేదిక కానుందన్నారు. తొలిసారిగా నాన్ ఇంజినీరింగ్ ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులందర్నీ ఒకే వేదికపైన కలిపే బృహత్తర కార్యక్రమానికి కెఎల్ వర్శిటీ శ్రీకారం చుట్టిందన్నారు. పరిశోధనా విద్యార్థులను ప్రోత్సహించేందుకు గాను ఆయా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి సుమారు వెయ్యి మందికి జూనియర్ శాస్త్ర వేత్తల అవార్డులను ప్రకటిస్తామన్నారు. వారి నూతన ఆలోచనలను స్కోపస్ అనే జర్నల్స్‌లో ప్రచురిస్తామన్నారు. చివరిరోజు సాంస్కృతిక కార్యక్రమాల ఉంటాయన్నారు. కార్యక్రమంలో ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఆయా విభాగాధిపతులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ

ప్రజాశక్తి - గుంటూరు : వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కన్వెన్షనల్ ఇంజినీరింగ్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ విభాగానికి చెందిన మాగులూరి నాగార్జునకు తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని

వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. 'డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఎ కస్టమైజ్డ్ గైట్ అసిస్టివ్ డివైజ్ ఫర్ ఫూట్ డీఫార్మిటీ డిజార్డర్స్ యూజింగ్ ఆప్టిమైజ్డ్ 3డీ ప్రింటింగ్ ప్రాసెస్ పారామీటర్స్' అంశంపై పరిశోధన చేసినందుకు పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు తెలిపారు. వర్సిటీలోని మెకానికల్ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గమని సురేష్ గైడ్‌గా వ్యవహరించారని అన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న మహిళా పోలీసులు

మహిళా పోలీసులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

ప్రజాశక్తి-మంగళగిరి

మహిళా పోలీసులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. మహిళా పోలీసులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని విన్నవించారు. హోం డిపార్ట్మెంట్‌ను మదర్ డిపార్ట్మెంట్‌గా కొనసాగించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ విషయాన్ని సిఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి మధులత, జిల్లా ఇన్‌ఛార్జి ఎ.రాధిక, ప్రధాన కార్యదర్శి గౌసియా బేగం, టి.రేఖ, దేవి పాల్గొన్నారు.

రహదారికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

ప్రజాశక్తి-దుగ్గిరాల

స్థానిక బాలికల హైస్కూల్ వద్ద కొమ్మమూరు కాల్వపై నిర్మాణంలో ఉన్న ఫుట్‌బ్రిడ్జ్‌కి అనుసంధానమైన సుగాలి కాలనీ రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడి అధ్వానంగా తయారైంది. స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు సర్పంచ్ బాణావతి ఖుషిభాయ్ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన రోడ్డుకు మరమ్మతులు చేయించారు. అత్యవసరంగా చిప్స్ వేసి గుంతలను పూడ్చివేశారు. రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బాణావత్ వెంకటేశ్వర నాయక్, షేక్ నాగూర్ పాల్గొన్నారు.

వర్షం పడితే ఇళ్లలోకి నీరు రాదా? : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తెనాలిరూరల్

నియోజకవర్గంలో 27 వేల మందికి ఇళ్ల స్థలాలు కేటాయించామని, అర్హులకు ఇళ్లు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గంగానమ్మపేట వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటికే కొన్ని ఇళ్ల గృహ ప్రవేశాలు పూర్తయ్యాని చెప్పారు. వర్షం కురిస్తే ఇళ్ల స్థలాల్లోకి నీళ్లు వస్తున్నాయనే విమర్శలకు స్పందిస్తూ వర్షం వస్తే నీళ్లు రాకుండా ఉంటాయా..? నీళ్లు రాని ఇళ్లు ఉంటాయా? అని అన్నారు. కొల్లిపర మండలం అత్తోటలో జగనన్న కాలనీ జూబ్లీహిల్స్‌ను తలపిస్తోందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 98 శాతం దరఖాస్తులను పరిష్కరించి 11 రకాల ధ్రువపత్రాలను 37,291 మంది కుటుంబాలకు అందజేశామని తెలిపారు. 82 సచివాలయాల పరిధిలో 95,945 కుటుంబాలు ఉండగా వాటిలో 38,057 కుటుంబాల నుండి దరఖాస్తులు చేశారని చెప్పారు. నియోజకవర్గంలో 36 వేల మందికి పెన్షన్లు అందుతున్నాయన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఛైర్పర్సన్ ఖాలేద నసీమ్, వైస్ చైర్మన్‌లు ఎం.హరిప్రసాద్, ఎ.నాగవేణి, ఎంపిపి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, సర్పంచులు ఉన్నారు.

9న విజయవాడలో ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

'క్విట్ ఇండియా' స్ఫూర్తితో మోడీని గద్దె దింపి, దేశాన్ని కాపాడుకోవటానికి ఈ నెల 9న విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని వామపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఐటియుసి ఏరియా అధ్యక్షులు పెరురి రామారావు, సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు పేరు బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం నిర్వహించే నిమిత్తం శుక్ర వారం ఉదయం చిలకలూరిపేట నుంచి ప్రచార జీపు యాత్ర ప్రారంభం కానుందని చెప్పారు. మోడీ పాలనలో అవలంభిస్తున్న విధానాలు కార్మిక, ఉద్యోగ, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ విధానాల వలన ధరలు ఆకాశానికి అంటి, వేతనాలు పాతాళానికి పోతున్నాయని, పేదరికం, ఆకలి,నిరుద్యోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపద మొత్తం అదాని, అంబాని వంటి కొద్ది మంది చేతుల్లో పోగుపడిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం తీరు ఇలాగే ఉంటే కార్మికులకే కాక రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులు తదితర శ్రామికులందరికీ తీవ్రమైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను విరమించాలని, నాలుగు లేబరు కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ కార్మికవర్గం, రెతులో కలిసి మోడీ కార్పోరేట్ అనుకూల విధానాలపై దేశ వ్యాపిత ఉద్యమానికి పిలుపు నిచ్చిందని అన్నారు. రైతు, కార్మిక, ఉద్యోగ, సాధారణ ప్రజలకు వ్యతిరేకంగా ధనిక, కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తూ, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ ఆపాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 4 తేదీ నుంచి ప్రచార యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వై.రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు.ఆగస్టు 9 క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సేవ్ ఇండియా దినంగా పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి గౌరవాధ్యక్షురాలు, ఏరియా కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ, నాయకులు బొంతా భగత్ సింగ్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పి.సురేష్, ఎ.వెంకట్రావు, ఎవి రమణ తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో సమావేశంలో మాట్లాడుతున్న పెలూరి రామారావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు

మాచర్లలో సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-మాచర్ల

క్విట్ మోది-సేవ్ ఇండియా లక్ష్యంగా ఈ నెల 9వ తేదిన విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేసేందుకు కార్మికలోకం కదలి రావాలని సిపిఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఎఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గోన్న మేకపోతుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మోది ప్రభుత్వం కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పోరేట్ రంగ సంక్షేమానికి పని చేస్తున్నట్లు వివరించారు. మోది పాలనలో ఇప్పటికే అనేక వ్యవస్థలు చిన్నాభిన్నంగా మారినట్లు వివరించారు. దేశ వ్యాప్తంగా మోది నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు కార్మిక లోకం ఐక్యంగా కదలాలని కోరారు. కారంపూడి, దుర్గి, మాచర్లలో కార్మి కులను చైతన్య పర్చిందుకు శుక్రవారం ప్రచార జాత వస్తోందని, ప్రచార జాతలో కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు, సిహెచ్ లింగారెడ్డి, రామయోగి, కిరణ్, సీతయ్య, లక్ష్మయ్య, బ్రహ్మాచారి, మంగయ్య పాల్గొన్నారు.

ఆక్రమించానని నిరూపిస్తే రాజీనామా చేస్తా

లోకేష్ ఆరోపణలపై ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు

ప్రజాశక్తి - వినుకొండ

'ప్రభుత్వ భూములు ఆక్రమించిన భూ కబ్జా రాయుడు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు' అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం సభలో చేసిన ఆరోపణలపై విను కొండ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు స్పందించారు. గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో జరి గిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెంటు ప్రభుత్వ భూమిని తాను ఆక్రమించినట్లు నిరూపిస్తే కనుక తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. లోకేష్ తన తండ్రిని అడ్డం పెట్టుకొని మంగళగిరిలో స్థలాలు ఆక్రమించలేదా అని ఆరోపిం చారు. రాజకీయంగా ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి ఆయన మరణానికి కారణమైన చంద్ర బాబు ఇప్పుడు ఎన్టీఆర్ ఫోటో పెట్టుకోవడానికి సిగ్గులేదా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమరావతిని తీసుకొచ్చామని చెప్పిన వారిని అక్కడ ప్రజలు ఓడించారని ఎద్దేవా చేశారు. తన రాజకీయ స్వార్థం కోసం యువతను రెచ్చగొట్టి కేసులు ఉన్నవారికి పదవులు ఇస్తామని ప్రకటిం చడం సిగ్గుచేటని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేసేందుకు ఫ్లెక్సీలు వేసామని అన్నారు. 'టిడిపి హయాంలో వినుకొండ నియోజకవర్గానికి రూ.2,400 కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పు కొంటున్న మీరు.. ఆ విషయాన్ని ఫ్లెక్సీ ద్వారా ప్రజలకు చెప్పొచ్చుగా అని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు

'లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి పివిఎస్ కళ్యాణ మండపంలో టిడిపి నాయకులతో కన్నా లక్ష్మీనారాయణ గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాలను నమ్మించి మోసం చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. ఈనెల 9 తేదీన లోకేష్ యువగళం పాదయాత్ర సత్తెనపల్లి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని చెప్పారు. లోకేష్ కు కొండమోడు వద్ద ఘనస్వాగతం పలకాలని సూచించారు. అన్ని గ్రామాల నుండి జనాన్ని సమీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు టిడిపి నేతలు నాగోతు శౌరయ్య మన్నెం శివనాగమల్లేశర రావు బిజీ చౌదరి పాల్గొన్నారు.

సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-పెదకూరపాడు

ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి యువగళం పాదయాత్ర నారా లోకేష్ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గురువారం స్థానిక సాయి శ్రీనివాస కళ్యాణ మండపంలో యువగళం పాదయాత్ర సన్నాక సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా కనిగిరి మాజీ ఎమ్మెల్యే, యువగళం నిర్వహణ కమిటీ బాధ్యులు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు యువ గళం పాదయాత్ర విజయవంతానికి కృషి చేయాలన్నారు. వైసిపి ఆగడాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. పార్టీ అభివృద్ధికి అరమరకలు లేకుండా కషి చేయాలి అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పార్టీ శ్రేణులు ఇతర కార్యవర్గం పనిచేయాలన్నారు. మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొమ్మాలపాటి శ్రీధర్

పాదయాత్రను అడ్డుకునేందుకు ఎమ్మెల్యే కుట్ర

జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి-వినుకొండ

ఎన్నికల అఫిడవిట్ లో దొంగ సర్టిఫికెట్లు పెట్టి ఎన్నికల అధికారులనే మోసం చేసిన పెద్ద మోసగాడు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు అని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆరోపించారు. గురు వారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకేష్ యువ గళం పాదయాత్ర వినుకొండలో విజయవం తమై ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో ఎమ్మెల్యేకి మైండ్ బ్లాక్ అయ్యి మెంటల్‌గా ప్రవర్తిస్తున్న అతన్ని హాస్పిటల్‌కి పంపించాల్సి ఉందన్నారు. అభివృద్ధి చేయకుండానే చేసినట్టుగా ఎమ్మెల్యే ఫ్లెక్సీలు వేసుకోవడంపై ప్రజలు విమర్శిస్తున్నారన్నారు. టిడిపి హయాంలో రూ.2,400 కోట్లతో జరిగిన అభివృద్ధిని ప్రతి గ్రామంలో చూపించేందుకు మేము సిద్ధమని సవాల్ విసిరారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ లను విమర్శించే స్థాయి బ్రహ్మానాయుడుకి లేదని అన్నారు యువ గళం పాదయాత్రను అడ్డుకునేందుకు బొల్లా బ్రహ్మానాయుడు అనేక కుట్రలు చేశాడని, గంజాయి బ్యాచ్తో అల్లర్లు సృష్టించి టిడిపి కార్యకర్తలపై నాయకులపై దాడులు చేయించడమే కాక తప్పుడు కేసులు బనాయించారని అన్నారు. బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలో 170 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించా లేదా అంటూ ప్రశ్నించారు. కోట్లు విలువచేసే 24 సెంట్లు ప్రైవేటు భూమిని 212 సర్వే నెంబర్లో ఆక్రమించాడని అన్నారు. ఇలా అనేక భూకబ్జాలకు సంబంధించిన సాక్ష్యాధారాలు తమ వద్ద ఉన్నాయని, అఖిలపక్ష కమిటీ వేస్తే ఎమ్మెల్యే అవినీతి అక్రమాలను నిరూపించి కడిగేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో ఎం.శివప్రసాద్, జె.గోవింద నాయక్, అయూబ్ ఖాన్, పివి సురేష్ బాబు, కర్నాటి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

కంప్యూటర్లు బహూకరణ

ప్రజాశక్తి -రెంటచింతల

దాతృత్వం ఎంతో గొప్పదని, మనకున్న దాంట్లో ఇతంలకు సహాయం చేయడంలోను ముఖ్యంగా పాఠశాలలకు సంబంధించి విద్యను బలోపేతం చేయడానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమని రెంటచింతల సొసైటీ మాజీ చైర్మన్ మోదుగు శ్రీనివాసులరెడ్డి కొనియాడారు. గురువారం ఎం ఎల్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1.50 విలువ చేసే కంప్యూటర్లను 4 వైఆర్ఎస్ హై స్కూలుకు బహుకరించారు. అలాగే రెంటచింతల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలకు 4, సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలకు 8,దాచేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్కు 8 కంప్యూటర్లను అందచేసిన ఎన్ ఆర్ ఐ మోదుగు మధు సూదనరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మేనేజర్ కళ్యాణ్,పాఠశాల హెచ్ ఎం కొత్త చంద్రశేఖరరావు, మల్లిఖార్జునరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

7న రైతుల ధర్నా జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఈ నెల 7న విజయవాడలో జరిగే రైతుల ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం రొంపిచర్ల మండలంలో ప్రచార కార్యక్రమం నిర్వహించా మండలంలో మాచవరం, సంత గుడిపాడు, మర్రిచెట్టు పాలెం, వడ్లమూడి వారి పాలెం, రొంపిచర్ల, విప్పర్లపల్లిలో ప్రచారం నిర్వ హించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె. రాంబాబు, రైతు సంఘం సీనియర్ నాయకులు జి.సుబ్బారెడ్డి, సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, మండల నాయకులు ముప్పూరి మధుసూదనరావు, చక్రవరం సుబ్బరాజు, రైతులు పాల్గొన్నారు.

పత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ల సేవలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణములో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. అన్న క్యాం టీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నామని నిర్వాహకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు,జవ్వాజి బుచ్చిబాబులు గురువారం అన్నారు 60వ రోజు రెండు అన్న క్యాంటీన్ల ద్వారా 945 మందికి భోజనాలు సరఫరా చేశామన్నారు. రెండు అన్న క్యాంటీన్ల వద్ద ఉదయ్ శంకర్‌సింగ్ స్వచ్ఛందంగా సేవలు అందించారన్నారు.

మౌలిక వసతుల కోసం లోకేష్‌కు వినతి

ప్రజాశక్తి - వినుకొండ



యువగళం పాద యాత్ర లో భాగంగా బుధ వారం వినుకొండ పట్టణంలో బహిరంగ సభ అనంతరం కొండ్రముట్ల వైపు వెళ్తుండగా 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి ఆధ్వర్యంలో విష్ణుకుండి నగర్ ప్రజలు నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలపై లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వినుకొండ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని లోకేశ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్ విహనుమంతరావు, బివెంకటరావు, టి.కాశి పాల్గొన్నారు.

మరింత వేగంగా ఇంటింటి ఓట్ల సర్వే

ప్రజాశక్తి - గుంటూరు

స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 ఓటర్ల జాబితాకు సంబంధించి ఇంటింటి సర్వేను బిఎల్ఓలు మరింత వేగంగా చేపట్టేలా సూపర్వైజరి అధికారులు పర్యవేక్షించాలని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజా ఆదేశించారు. ఈ అంశంపై గురువారం స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏఈఆర్ఓలు, సూపర్వైజరి అధికారులు, బిఎల్ఓలతో సమీక్షించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ సర్వే వేగాన్ని పెంచాలని, బిఎల్ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓట్ల సర్వే చేయాలని చెప్పారు. సూపర్వైజరి అధికారులు ప్రతిరోజూ వారి పరిధిలో కొన్ని ప్రాంతాలకు క్షేత్రస్థాయి సర్వేలో పాల్గొనాలన్నారు. సర్వేలో అందే ఫారాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని అందుకు తగిన విధంగా అవసరమైన సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. బిఎల్ఓలకు యాప్, లేదా ఫారాల దరఖాస్తుపై అనుమానాలు, సందేహాలు వస్తే సంప్రదించడానికి ఎన్నికల విభాగంలో సిబ్బందిని కేటాయించుకోవాలని, బదిలీలు, ఇతర కారణాలతో ఖాళీ అయిన బిఎల్ఓల స్థానంలో వెంటనే మరో కార్యదర్శికి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఎన్నికల విభాగ సూపరిండెంట్‌ను ఆదేశించారు. సర్వేలో వెనుకబడిన బిఎల్ఓలతో మాట్లాడి సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై చర్యలుకు సిఫార్సు చేయాలని సూపర్వైజరి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏఈఆర్ఓలు (డిప్యూటీ కమిషనర్లు) బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకటకృష్ణయ్య, సిటీప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటీప్లానర్ కోటయ్య, ఎన్నికల విభాగ సూపరిండెంట్ పద్మ, మేనేజర్ శివన్నారాయణ పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న అదనపు కమిషనర్ రోజా

కెఎల్‌యులో నేడు, రేపు గణితం అంతర్జాతీయ వర్క్‌షాప్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ గణిత విభాగం కేంద్ర డిఎస్టీ సెర్బ్ సౌజన్యంతో శుక్ర, శనివారాల్లో రెండ్రోజులపాటు అంతర్జాతీయ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు గణిత విభాగాధిపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ బివి.అప్పారావు గురువారం తెలిపారు. ఈ వర్క్‌షాప్‌నకు దేశ, విదేశాల నుండి గణిత మేధావులు, శాస్త్రవేత్తలు పాల్గొని గణితంలో చోటు చేసుకుంటున్న ఆధునిక గణిత పద్ధతులను, వివిధ విభాగాల్లో సులువుగా, కచ్చితత్వంతో ఏ విధంగా ఉపయోగించాలో వివరించనున్నారని చెప్పారు. నూతనంగా అధ్యయనం చేస్తున్నవారికి ఆధునిక గణిత పద్ధతులపైన చేసిన ఆయా అధ్యయనాలను, పరిశోధనలు వివరిస్తారని, 125 మంది గణిత మేధావులు ఆయా విభాగాల నుండి పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, కార్యశాల కన్వీనర్ డాక్టర్ రేణుక, కో-కన్వీనర్ కె.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

కడుపులో నులిపురుగులతో ఎదుగుదల లోపాలు

ప్రజాశక్తి - చేబ్రోలు : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పదో తేదీన నిర్వహించనున్నట్లు చేబ్రోలు వైద్యాధికారి అబ్రహం లింకన్ తెలిపారు. ఈ మేరకు పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, కిశోర బాలల కడుపులో నులిపురుగులుంటే పోషకాహార లోపానికి దారితీస్తుందని, రక్త హీనత వచ్చి శారీరక, మానసిక ఎదుగుదల లోపాలకు గురవుతారని చెప్పారు. ఈ సమస్యలు రాకుండా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా ఇచ్చే ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను వేసుకోవాలని సూచించారు. పదో తేదీన ఎవరైనా మాత్రలు వేయించుకోకుంటే 17వ తేదీన మళ్లీ వేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అన్ని శాఖలూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బి.బాబు రావు, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, ఎంఇఒలు ప్రసాద్, సుబ్బారావు, ఇఒపిఆర్‌డి జి.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

అన్నదానం, పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి : వికలాంగులకు, పేదలకు, అన్నదానం, పార్క్ రోడ్‌లోని ఆర్‌సిఎం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలు, సీట్లను గురువారం పంపిణీ చేశారు. స్థానిక కొత్త బస్టాండ్ వెనుక గల ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి కె.రామారావు ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా గురిజేపల్లి సర్పంచ్ అద్దంకి లక్ష్మణ్ స్వామి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. జి.డేవిడ్, బి.గోవిందరాజు, స్టీఫెన్, జి.నాగేశ్వరరావు, జి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అంబటి రాయుడు క్రీడా పరికరాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరులోని పలు పాఠశాలలకు క్రీడా పరికరాలు, కంప్యూటర్లు, మైక్‌సెట్‌లను ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు గురువారం అందచేశారు. గురువారం పాత గుంటూరు యాదవ హైస్కూలులో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ అందించారు. స్థానిక రాజకీయ నాయకులతో సమావేశయ్యారు. అనంతరం ఏటి అగ్రహారం పరిధిలోని 28, 29 డివిజన్స్‌లోని ఎస్‌కెబిటిఎం ఉన్నత పాఠశాలకు కంప్యూటర్లు, మైక్‌సెట్, క్రీడాపరికరాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

క్రీడా పరికరాలు అందిస్తున్న అబటి రాయుడు

రెండో రోజు ఈసీ సమీక్షలో పాల్గొన్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరి రివిజన్-2024పై ఆగష్టు 2, 3వ తేదీలలో రెండ్రోజులపాటు రాష్ట్రంలోని కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో భాగంగా రెండవ రోజు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ దర్మేంద్ర శర్మ, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

చెంచుపేట విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో లైన్ల మరమ్మతులు కారణంగా శుక్రవారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషన్ సబ్ డివిజన్ తెనాలి శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.అశోక్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తెనాలి పట్టణ పరిసర ప్రాంతాలైన అమరావతి ప్లాట్స్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆలపాటి నగర్, సుందరయ్య నగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1-3 గంటల మధ్య విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు చిన్మయానందుల ఆరాధన సందర్భంగా తెనాలిలో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను గురువారం అందించారు. చిన్మయ మిషన్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమానికి కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. గతేడాది ఉత్తమ ప్రతిభ కనబర్చిన పేద విద్యార్థులకు చిన్మయ మిషన్ నిర్వాహకులు స్వామి సువీరానంద ద్వారా రూ.లక్ష స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు.

గర్భిణులు ఆస్పత్రికి రావడానికి ఉచితంగా వాహనాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గర్భిణులకు ఉచిత రవాణా సేవలు అందించేందుకు డాక్టర్ వైఎస్ఆర్ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను సిద్ధం చేసినట్లు గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. గర్భిణులను ఆసుపత్రికి తీసుకుని వచ్చే కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. గర్భిణుల ఇంటికి వెళ్లి వారిని తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా నేరుగా ఆసుపత్రికి తెచ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. కొంత కాలం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట..రెండు గంటల మధ్య తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల్లో బాలింతలను ఆసుపత్రి నుంచి తీసుకుని వెళ్లుతున్నట్లు తెలిసిందని, దీనివల్ల సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే బాలింతలను తీసుకెళ్లాలని సిబ్బందిని ఆదేశించినట్లు చెప్పారు. బాలింతల కోసం ప్రత్యేక ఏసీ వాహనాల్లో తీసుకుని వెళుతున్నట్లు తెలిపారు. బాలింతలను 48 గంటల్లో డిశ్చార్జి చేస్తే పడకల కొరతా తగ్గుతుందన్నారు. అనంతరం ప్రసూతి వార్డులో నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ సజని ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవంలో ఆయన పాల్గొన్నారు.

గర్భిణులను వాహనాల్లో పంపుతున్న సూపరింటెండెంట్

నేడు మంగళగిరి కోర్టుకు లోకేష్

ప్రజాశక్తి-మంగళగిరి : తనపై అసత్య కథనాలు ప్రచురించారనే అంశంపై సాక్షి, స్కిల్ డెవలప్‌మెంట్ మాజీ ఛైర్మన్ అజయ్‌రెడ్డిపై టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులను దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో వాంగ్మూలం నమోదు కోసం ఆయన శుక్రవారం కోర్టుకు హాజరు కానున్నారు. ఈ కారణంగా పల్నాడు జిల్లాలో సాగుతున్న యువగళం పాదయాత్ర నుండి గురువారం రాత్రి ఉండవల్లి నివాసానికి చేరుకున్నారు. శుక్రవారం ఉదయం మంగళగిరి కోర్టుకి లోకేష్ హాజరవుతారు. స్కిల్ డెవలప్మెంటులో భారీ స్కాం అంటూ అప్పటి ఛైర్మన్ అజయ్‌రెడ్డి 2022లో ప్రెస్‌మీట్ పెట్టి నారా లోకేష్‌పై ఆరోపణలు చేశారు. అయితే తనకు సంబంధంలేని అంశంలో ఆరోపణలు చేశారంటూ అజయ్‌రెడ్డికి లోకేష్ నోటీసులు పంపారు. దానికి ప్రతిస్పందన లేకపోవడంతో తన పరువుకు భంగం కలిగించిన అజయ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మంగళగిరి కోర్టులో క్రిమినల్ కేసును లోకేష్ దాఖలు చేశారు.

మెమూ రైళ్లలో మెరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి : ప్రస్తుతం ఉన్న పలు మెమూ (మెయిన్‌లైన్ ఎలక్ట్రికల్ మల్టిపుల్ యూనిట్) రైళ్లలోని బోగీల్లో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా సీటింగ్ విభాగాన్ని మెరుగుపరుస్తూ టాయిలెట్లుతో కూడిన కొత్త బోగీలను అందుబాటులోకి తెస్తున్నట్లు రైల్వే శాఖ గురువారం ఉత్వర్వులను జారీ చేసినట్లు నర్సరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయులు తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్న రైళ్లలోని బోగిలను మెరుగుపరుస్తూ.. సౌకర్యాలతో కూడిన బోగీలను శనివారం నుండి అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. మార్పులు చేస్తున్న మెమూ రైళ్ల వివరాలు ఇలాఉన్నాయి : విజయవాడ -గుంటూరు (07783), గుంటూరు - మాచర్ల (07779), మాచర్ల-నడికుడి (07580), మాచర్ల - గుంటూరు (07780), గుంటూరు- విజయవాడ (07788).

తల్లిపాలే బిడ్డకు అమృతం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు: బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని, మూడు నాలుగు రోజులపాటు వచ్చే ముర్రుపాలు బిడ్డకు అమృతంతో సమానమని అంగన్వాడీ సూపర్‌వైజర్ ఎంవి రత్నం తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని చిన్న కొండ్రుపాడు అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత అన్ని రకాల ఆహారాలు అలవాటు చేయాలని చెప్పారు. వీలైతే రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని, అప్పుడే శిశువులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లిపాల వల్ల వయసుకు తగ్గ ఎత్తు పెరుగుతారన్నారు. అనంతరం సెంటర్ పరిధిలోని గర్భిణులు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్‌లను అందించారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి శిరీష, అంగన్వాడి కార్యకర్త రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నేడు నల్లమడ రైతుసంఘం సమావేశం

ప్రజాశక్తి - పెదనందిపాడురూరల్: నల్లమడ రైతు సంఘ సమావేశం శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు పెదనందిపాడు కొల్లా వెంకయ్య గ్రంథాలయంలో ఉంటుందని సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు గురువారం తెలిపారు. గుంటూరు ఛానల్ విస్తరణ కోసం చేస్తున్న పోరాటంలో మహిళా రైతులపై పోలీసుల తీరు, ఉద్యమంపై సమీక్ష, భవిష్యత్ కార్యాచరణపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అతిథులు

ఫిజియో లీగ్ టి20 క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఫిజియోథెరపిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించే రాష్ట్రస్థాయి 'ఫిజియో లీగ్ టి20' క్రికెట్ పోటీలు స్థానిక చౌడవరం ఆర్‌విఆర్ - జెసి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో, నంబూరు ఎమ్మెస్‌కె క్రీడా మైదానాల్లో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎన్.శరత్‌చంద్ర మాట్లాడుతూ గ్లోబలీకరణ నేపథ్యంలో ప్రపంచ మానవజాతిని క్రికెట్ ఒకచోటకు చేర్చి సుహృద్భావ వాతావరణంలో క్రీడా స్ఫూర్తిని అందిస్తోందని చెప్పారు. ఫిజియో లీగ్ టి20 చైర్మన్ డాక్టర్ ఎమ్‌డి ఇమ్రాన్ మాట్లాడుతూ కేవలం ఫిజియోథెరపీ డాక్టర్లతో 8 జట్లతో ఐదు రోజులు పాటు టోర్నీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు రూ.లక్ష నగదు బహుమతి, రోలింగ్ ట్రోఫీ, రన్నర్స్‌కు రూ.50 వేల నగదు బహుమతి, షీల్డ్ అందిస్తామని తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే లీగ్ క్రికెట్ పోటీలను టీవీ 2 ఛానల్ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ప్రసారం చేస్తున్నట్లు చెప్పారు. తొలుత క్రీడాజ్యోతిని వెలిగించి బెలూన్లను ఎగరవేశారు. 8 జట్ల కెప్టెన్లను అతిథులకు పరిచయం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు శివప్రసాద్, ముప్పరాజు వెంకట్రావు, డాక్టర్ షేక్ సుభాని, డాక్టర్ ఏడుకొండలు, రాజేష్ రోషన్, డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ జోత్స్న తేజ తదితరులు పాల్గొన్నారు.

పరిస్థితులను ఎదుర్కోవడాన్ని క్రీడలు నేర్పుతాయి

నవోదయ విద్యాలయంలో ఖోఖో మీట్ ప్రారంభోత్సవంలో పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

మండల పరిధిలోని మద్దిరాలలో జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహిస్తున్న ప్రాంతీయ ఖోఖో మీట్ - 2023-24ను పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఏదో ఒక క్రీడలో పాల్గొనడం అవసరమని చెప్పారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, మంచి నడవడిక, ఓర్పు, సమన్వయం సహకారం, నాయకత్వ లక్షణాలు, విషయ సంగ్రహణం అలవడతాయని చెప్పారు. ఈ లక్షణాలుంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగొచ్చన్నారు. క్రీడలు వలన ఆలోచన శక్తి పెరుగుతుందని, సమయానుకూల స్పందన అలవడుతుందని, క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి, వాటి నుండి ఏ విధంగా బయటపడాలో అర్థమవుతుందని వివరించారు. క్రీడల వల్ల కీర్తిప్రతిష్టలనూ సాధించొచ్చన్నారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

నరసరావుపేట కమిషనర్‌గా ట్రైనీ కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ట్రైనీ కలెక్టర్‌గా పల్నాడు జిల్లాకు వచ్చిన కల్పశ్రీని జిల్లా కేంద్రమైన నరసరావుపేట మున్సిపాల్టీ కమిషనర్‌గా నియమించారు. ఈ మేరకు బాధ్యతలను ఆమె గురువారం చేపట్టారు. రెండు వారాలపాటు కల్పశ్రీ ఈ బాధ్యతల్లో ఉండి శిక్షణ పొందుతారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం, పరిష్కారానికి కృషి చేయడం, మున్సిపల్ పరిధిలో అడ్మినిస్ట్రేషన్, పరిపాలన, వ్యవహారాల బాధ్యతలను కల్పశ్రీ చూడనున్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు

ఐద్వా పోరుయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

మహిళలపై హింసను అరికట్టాలని, మద్యం, మత్తు పదార్థాలను నియంత్రించాలని, హింస లేని సమాజం కోసం చేయి చేయి కలుపుదాం అని జులై 28 నుండి ఆగస్టు 8 వరకూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పోరుయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐద్వా అధ్యక్షురాలు కె.పద్మ పిలుపునిచ్చారు. గురురువారం బ్రాడీపేటలోని ఐద్వా కార్యాలయంలో పోరుయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ మహిళలపై, చిన్నారులపై రోజురోజుకీ హింస పెరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని విమర్శించారు. దేశంలో ఏదో ఒక మూలన నిమషానికి ఒక అగాయిత్యం జరుగుతోందని ఆందోళన వెలిబుచ్చారు. మహిళా రెజ్లర్లు లైంగిక వేధింపులకు గురైనా, మణిపూర్ మహిళలను నగ్నంగా వీధుల్లో తిప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించట్లేదని, చట్టాలెన్ని ఉన్నా వాటి అమలులో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో హత్రాస్‌లో దళిత బాలిక మనీషాపై దారుణ హత్య చేశారని, ఆసిఫాను చిదిమేశారని అన్నారు. నిందితులను కాపాడేందుకు ప్రభుత్వం పూనుకుంటుందని, కేంద్ర ప్రభుత్వానికి మానవత్వం, సమానత్వం లేదని రుజువైందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న పోరుయాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి ఎ.పద్మ, బి.కోటేశ్వరి, ఎం.పద్మ పాల్గొన్నారు.

అందని పింఛను

ప్రజాశక్తి-తాడేపల్లి

ఒకటో తేదీ తెల్లవారుజామునే పింఛను అందిస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేస్తుండగా ఉండవల్లిలో సామాజిక పింఛన్లు అందక లబ్ధిదార్లు అవస్థ పడుతున్నారు. వేలిముద్రలు పడకపోవడంతో వాలంటీర్లు పింఛన్లు ఇవ్వలేకపోతున్నారు. దీంతో బాధితులు పింఛను కోసం సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. వాలంటీర్లకు డివైజ్‌లు లేనప్పుడు పింఛను ఇవ్వాల్సిన బాధ్యత వెల్ఫేర్ అధికారులకు లేదా అని ప్రశ్నిస్తున్నారు. పింఛను కోసం ఎదురుచూసే వారిలో 90 శాతం మంది వృద్ధులే. మందులు, నిత్యావసరాల కొనుగోలుకు పింఛను డబ్బులే వీరికి ఆధారం. ఈ ఇబ్బందులను గుర్తించి ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, పింఛను సకాలంలో అందేలా చూడాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

పార్కుల పరిశీలనలో భాగంగా అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజల భాగస్వామ్యంతో పార్కుల నిర్వహణ

- పార్కుల్లోనే బాస్కెట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులు
- ఏర్పాటు, అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశం

ప్రజాశక్తి - గుంటూరు

నగర ప్రజలకు ఆహ్లాదం, ఆరోగ్యాన్ని అందించేలా నగరపాలక సంస్థ ఖాళీ స్థలాల్లో పార్కులను అభివృద్ధి చేసి, వాటి నిర్వహణలో స్థానికులను భాగస్వాములను చేయాలని ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. గురువారం కమిషనర్ టీచర్స్ కాలని, ఇన్నర్ రింగ్ రోడ్‌లోని వైయస్సార్ పార్కులు, గడ్డిపాడు, రెడ్డిపాలెం చెరువులను పరిశీలించారు. ఆయాచోట్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అన్నారు. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాల్లో స్థానికులు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందించేలా పార్కులను అభివృద్ధి చేయడానికి వార్డ్ సచివాలయాల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నగరపాలక సంస్థ నుండి అభివృద్ధి చేసిన పార్కుల నిర్వహణకు స్థానికుల భాగస్వామ్యం చేయాలన్నారు. పార్కుల్లో ప్రదానంగా వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పిల్లల ఆట వస్తువులు, పచ్చదనం పెంపు ఉండాలని, గుర్తించిన పార్కుల్లో బాస్కెట్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్ కోర్టుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. పార్కులో మరమ్మతుకు గురైన ఓపెన్ జిమ్, పిల్లల ఆట వస్తువులకు మరమ్మతులను వెంటనే చేపట్టాలని ఏఈలను ఆదేశించారు. చెరువుల అభివృద్ధిలో భాగంగా గడ్డిపాడు, రెడ్డిపాలెం చెరువుల అభివృద్ధికి ప్రతిపదనలు తయారు చేయాలన్నారు. పర్యటనలో ఇన్‌ఛార్జి ఎస్ఇ సుందర్రామిరెడ్డి, ఇఇ శ్రీనివాసరావు, ఎడిహెచ్ రామారావు, ఎసిపి అజయ్ కుమార్, డిఇఇలు శివకుమార్, శ్రీనివాసరెడ్డి, ఎస్ఎస్‌లు సోమశేఖర్, రాంబాబు, టిపిఎస్ హృదయరాజు, ఎఇలు రాము, అనూష, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్సిటీ ప్రొఫెసర్లకు సీడ్ గ్రాంట్

ప్రజాశక్తి - ఏఎన్‌యు

పరిశోధనాత్మక విద్యకు ప్రాధాన్యం ఇవ్వడంలో భాగంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని 76 మంది ప్రొఫెసర్లకు ఒకేసారి ఒక్కొక్కరికి రూ.రెండు లక్షల సీడ్ గ్రాంట్ అందించారు. వర్సిటీలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్, ప్లానింగ్ సెక్రటరీ ఎం.గిరిజా శంకర్ హాజరై మాట్లాడారు. పరిశోధనాత్మక విద్య నిరంతరం కొనసాగాలని, విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల అధ్యయనాలు, పరిశోధనలు సమాజానికి అవసరమని అన్నారు. నూతన ఆవిష్కరణల కోసం వర్సిటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తాను కూడా విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థినేనని గుర్తు చేశారు. విలువలతో కూడిన విద్యా విషయక పరిశోధనాత్మక విద్యను విద్యార్థులకు అందించడానికి ఇలాంటి అద్భుతమైన సాహసోపేతమైన నిర్ణయాలను వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తీసుకోవడం శుభ పరిణామమని చెప్పారు. అనంతరం సీడ్ గ్రాంట్ ధ్రువ పత్రాలను ప్రొఫెసర్లకు గిరిజా శంకర్ అందించారు. కార్యక్రమంలో వీసీతోపాటు రెక్టార్ పి.వర ప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, ప్రొఫెసర్ సంధ్యాకోల్ పాల్గొన్నారు.

మంజూరు పత్రాలు అందిస్తున్న గిరిజా శంకర్